పేరుకే రైతు బజారు


రైతుబజారు బయట ఆకు కూరలు విక్రయిస్తున్న రైతులు


కింద కూర్చొని కూరగాయలు విక్రయిస్తున్న మహిళలు

- రైతులు తక్కువ.. దళారులు ఎక్కువ
- ఆదాయం ఉన్నా వసతులు కరువు
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కింది స్థాయి ఉద్యోగులు

మిర్యాలగూడ టౌన్ : స్థానిక రైతు బజారులో దళారులదే హవా కొనసాగుతుంది. నిబంధనల మేరకు రైతులు పండించిన పంటలు విక్రయాలు జరుపకోవాలని కానీ మధ్య దళారులతే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టిని సారించాలని సన్న, చిన్నకారులు రైతులు కోరుతున్నారు.

98షాపులతో నిర్మాణం

పట్టణంలోని బీఎస్ఎన్ఎల్‌కు చెందిన స్థలంలో 2015లో నూతనంగా రైతు బజారును ఏర్పాటు చేసి వీటిలో 98 షాపులను నిర్మించారు. అయితే ఈ రైతు బజారు ప్రారంభం సమయంలో మిర్యాలగూడ, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, నల్లగొండ నియోజకవర్గాల నుంచి కూరగాయాలు పండించే సన్న, చిన్నకారు రైతులు 300 మంది వరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కొంత వరకు బాగానే నడిచిన ఈ రైతు బజారులోకి మధ్య దళారులు అధికంగా కావడంతో రైతులు పూర్తిగా తగ్గిపోయారు. అదే విధంగా గతంలో సుమారు 13షాపులను మహిళా సంఘాలకు కేటాయించగా ప్రస్తుతం 5సంఘాల వారు మాత్రమే వ్యాపారం చేసుకుంటున్నారు. అయితే ఈ రైతు బజారుపై అధికారులు, ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో ఈ రైతు బజారులో పనిచేస్తున్న అధికారులు ఎప్పుడు వస్తారో..ఎప్పుడు వెళ్తారో కూడా తెలియని దుస్థితి నెలకొంది.

అధికారుల పర్యవేక్షణ కరువు

చాల వరకు పట్టణంలోని స్థానిక గణేష్ మార్కెట్ (పాత బస్టాండ్) నుంచి కూరగాయలను తీసుకవచ్చి అమ్ముతున్నారు. అయితే ప్రస్తుతం వివిధ షాపుల నుంచి సుమారు రూ.25 నుంచి రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నారనే ప్రచారం సాగుతుంది. ఇంతా ఆదాయం ఉన్నా కనీస మౌలిక సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే మధ్యదళారులకు ముందు షాపులు, రైతులకు చివరి షాపులను కేటాయించడంతో ఆకు కూరలు రైతు బజారు ముందు పెట్టి అమ్ముకుంటున్నారు. కాగా ఈ రైతు బజారు కొంత మంది రెండు, మూడు షాపులు కూడా తీసుకొని నడిపిస్తున్నారనే ప్రచారం సాగుతుంది. అంతేగాక సుమారు 30 నుంచి 40 వరకు షాపులు ఖాళీగా దర్శనం ఇస్తుండగా 18 షాపులను అద్దె రూపంలో ఇచ్చారు. వీరి నుంచి వెయ్యి రూపాయల నుంచి 2500 రూపాయల వరకు వసూలు చేస్తున్నారనే ప్రచారం సాగుతుంది. కాగా రైతు బజారులో చాలా వరకు షాపులు షెడ్డులు వేయకుండానే ఉంచడంతో పాటు వీటిలోని కొంత సామగ్రి చోరీ గురయిందనే ప్రచారం సాగుతుంది. మూరు బేరాలు చేసేవారికి రెండు, మూడు షాపులు కూడా ఉన్నాయనే ప్రచారం సాగుతుంది. రైతు బజారుకు ఆదాయం వస్తున్నప్పటికీ పర్యవేక్షణ కరువైంది. కింది స్థాయి సిబ్బంది ఆడిందే ఆట–పాడిందే పాటగా సాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

రైతులకు అధిక ప్రాధాన్యం

రైతు బజారులో ఎక్కువ శాతం షాపులను సన్న, చిన్నకారు రైతులకు కేటాయిస్తున్నాం. మధ్య దళారుల వ్యవస్థను నియంత్రించేందుకు కృషి చేస్తాం . చాలా వరకు షాపులు ఖాళీగా ఉన్నాయి. మూరు బేరగాలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతాం.

– శ్రీనివాస్ రైతు బజారు ఎస్టేట్ అధికారి, మిర్యాలగూడ

విద్యార్థులకు గుణాత్మక విద్యనందించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి


కేజీబీవీలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రభుత్వ పాఠశాలల ద్వారా గుణాత్మకమైన విద్యను అందించి ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ వచ్చిన సమయంలో విద్యార్థులు అద్దె భవనంలోని పాఠశాల ఆవరణలో మట్టిలో కూర్చొని పాఠాలు వింటుండటం చూసిన కలెక్టర్ పాఠశాల ఎస్‌వో కవితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించి ఇరవై రోజులు అవుతున్నప్పటికీ ఇప్పటి వరకు నూతన భవనంలోకి ఎందుకు వెళ్లలేదని ఎస్ఓను కలెక్టర్ ప్రశ్నించారు. మీ పిల్లలు ఉంటే ఇలాగే వ్యవహరిస్తారా అంటూ తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేసింది. అనంతరం కలెక్టర్ బోర్డుపై బోధిస్తూ, విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. విద్యతోనే ఉజ్వలమైన భవిష్యత్ సాధ్యమని, ప్రతి ఒక్కరూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదవి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం నూతన కేజీబీవీ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ సాయంత్రం వరకు విద్యార్థులను నూతన భవనంలోకి షిఫ్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. . అలాగే మండల కేంద్రంలోని రంగుండ్ల రోడ్‌లోని సర్వే నంబర్ 403లో నూతనంగా నిర్మించే ప్రాథమిక ఆరోగ్యకేంద్రం స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసీల్దార్ రఘు, అధికారులు ఉన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోండి


శాంతినగర్‌కు బస్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం దామరచర్ల మండలం శాంతినగర్‌కు బస్ సర్వీస్‌ను స్థానిక ఆర్టీసీ డిపోలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని పకడ్బందీగా అమలు చేసి చరిత్రను సృష్టిస్తుందన్నారు. ప్రయాణీకులను తన గమ్యస్థానాలకు చేర్చేది ఒక్క ఆర్టీసీ మాత్రమేన న్నారు.. అన్ని గ్రామాలకు బస్సులను పునరుద్ధరించే విధంగా తన వంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం రాంమోహన్‌రెడ్డి, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ భారతీబాయి సిబ్బంది ఉన్నారు.

క్లుప్తంగా

ఉత్తమ మెడికల్ ఆఫీసర్‌గా ఉషారాణి


అవార్డు అందజేస్తున్న కలెక్టర్, డీఎంహెచ్ఓ

కొండమల్లేపల్లి : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ ఉషారాణికి ఉత్తమ మెడికల్ ఆఫీసర్ అవార్డుకు ఎంపికైంది. మంగళవారం వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలందించినందుకుగాను ఈ అవార్డును కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ ఉషారాణికి అందజేశారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ ఉత్తమ అవార్డు పొందడం తనకెంతో ఆనందంగా ఉందని విధి నిర్వహణలో తనకు సహకరించిన తోటి ఉద్యోగులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలల గుర్తింపును రద్దుచేయాలి

మిర్యాలగూడ టౌన్ : ఫీజులు, పుస్తకాల పేరుతో అక్రమంగా విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మాదగోని మహేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలోని ఎస్ఆర్‌డీజీ స్కూల్‌లో అక్రమంగా విక్రయిస్తున్న పుస్తకాలను బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పట్టుకొని ఎంఈఓ బాలునాయక్‌కు అప్పగించారు. అనంతరం పాఠశాలలో పరిశీలించిన ఎంఈఓ ఆ పుస్తకాలు అమ్ముతున్న గదులను సీజ్ చేశారు. అనంతరం మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిని కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కృష్ణంరాజు, రమేష్, నరేందర్, సైదులు, నరేష్ తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

నిడమనూరు : సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మండలంలోని 14మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మంగళవారం మార్కెట్‌కమిటీ చైర్మన్ అంకతి సత్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధితో పేదవాళ్లందరూ కార్పొరేట్ వైద్యసేవలు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవి మృతి బాధాకరం

డిండి : మండల పరిధిలోని కామేపల్లి గ్రామానికి చెందిన దగ్గు లక్ష్మీదేవి మృతి బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం కామేపల్లిలో నిర్వహించిన లక్ష్మీదేవి దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. ఆయన వెంట పలువురు ఆ పార్టీ నాయకులున్నారు.

బదిలీపై వెళ్తున్న బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం


మేనేజర్‌ను సన్మానిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

పెద్దవూర: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పులిచర్ల బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న కార్తీక్‌ను మంగళవారం పెద్దవూర వాకర్స్ అసోయేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోయేషన్ సభ్యులు కర్నాటి మునిరెడ్డి, లక్ష్మణ్, రామాంజి, వెంకట్, కూన్ రెడ్డి రాంరెడ్డి, పురుషోత్తం, పరమేశ్ ఉన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


రైతులకు విత్తన బస్తాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్, అధికారులు

దేవరకొండ : రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అ న్నారు. మంగళవారం దేవరకొండ పట్ట ణంలోని ఆయన నివాసంలో జాతీ య ఆహార భద్రతా మిషన్(ఎస్ఎఫ్ఎం) ద్వా రా పంపిణీ చేస్తున్న జొన్న, కంది విత్తనాలను ఆయన రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి రైతుకు వెన్నెముకగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. రైతులను రాజులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు సంబంధించి రూ.20వేల 600కోట్లకు పై చిలుకు రుణాలను మాఫీ చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అనంతరం సంబంధిత అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు , లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీ రాజ్‌కుమార్, ఆర్డీఓ రమణారెడ్డి, ఏడీఏ శ్రీలక్ష్మీ, కమిషనర్ సుదర్శన్, ఆయా మండలాల ఎంపీడీఓలు ఉన్నారు.

రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ టూటౌన్ : తాతల కాలం నుంచి వచ్చిన అసైన్డ్ వ్యవసాయ భూమిలో తాము సేద్యం చేసుకుంటున్నామని, ఆ భూమిని అక్రమంగా ఇతరులకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న నిడమనూరు మండల రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన తెల్కపల్లి శంకర్, అశోక్, నాగరాజు, రాజు, నవీన్, రాధమ్మ మంగళవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. తాము 1984 నుంచి సర్వే నంబర్ 720లో 6ఎకరాల భూమిని సేద్యం చేసుకుంటున్నామని అందులో మూడు ఎకరాలు ఇతరుల నుంచి సాదాబైనామా ద్వారా కొనుగోలు చేసినట్లు తెలిపారు. సర్వేయర్, ఆర్ఐ, తహసీల్దార్ కలిసి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా భూమిని ఇతరులకు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు


కేక్ కట్ చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

దేవరకొండ : ఖాతాదారులకు ఎస్‌బీఐ మెరుగైన సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతుందని దేవరకొండ ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ ఫణీంద్ర, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌వీటి అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడి 70ఏళ్లు అయిన సందర్భంగా మంగళవారం స్థానిక బ్రాంచ్‌లో 70వసంతాల వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి వారు మాట్లాడారు. ఎస్‌బీఐ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు రవిప్రకాష్, కృష్ణ, బ్యాంకు సిబ్బంది పాందునాయక్, చరణ్, శ్రీను, గోపాలకృష్ణ, శాంతానాయక్, సాయి కిషోర్, మనీషా, వెంకన్న, శ్రీనయ్య, వెంకట్, రాజ్‌కుమార్, ప్రవీణ్, చక్రపాణి, తదితరులున్నారు.

పాస్ పుస్తకాలు అందించాలని వినతి


దామరచర్ల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

మిర్యాలగూడ : దామరచర్ల మండల పరిధిలో ఉన్న అసైన్డ్, ప్రభుత్వ భూమిలో కబ్జాలో ఉన్న గిరిజన రైతులకు ప్రభుత్వం నూతన పాస్ పుస్తకాలు అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్‌కుమార్‌లు అన్నారు. మంగళవారం వారు దామరచర్ల మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గిరిజన రైతులు తమ తాతలు, తండ్రుల నాటి నుంచి ప్రభుత్వ భూముల్లో కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్నారన్నారు. ఆ భూములే వారికి జీవనాధారమన్నారు. ప్రభుత్వం స్పందించి గిరిజన రైతులు సాగుచేసుకుంటున్న భూములకు నూతన పట్టా పాస్‌పుస్తకాలు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ లింగానాయక్, శాంతి, జమ్మల కోటయ్య, లక్ష్మయ్య, సులేమాన్, సైదా పాల్గొన్నారు.

గిరిజన గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న నాయకులు

మిర్యాలగూడ : గిరిజన గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎల్.ఎర్రనాయక్ అన్నారు. మంగళవారం ఆయన దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన గురుకులాన్ని ఆయన సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతా ప్రమాణాలతో అందించడం లేదని, పాఠశాలలో బాత్‌రూమ్‌లు, టాయ్‌లెట్స్ అపరిశుభ్రంగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్‌నాయక్, నాగేశ్వర్‌రావు, శ్రీనునాయక్, హనుమంతునాయక్ తదితరులు ఉన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థులతో కంప చెట్లను కొట్టిచ్చిన మండలంలోని తుంగపాడు ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ముడావత్ జగన్ నాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం సబ్‌కలెక్టర్ నారయణ్ అమిత్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులతో పనిచేయించడం ఏంటని ప్రశ్నించారు. విద్యార్థులతో పని చేయించిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు వీరన్న, మనీ, మోహన్ తదితరులున్నారు.

బైక్‌పై నుంచి కిందపడి మహిళకు గాయాలు

నిడమనూరు: బైక్‌పై వెళ్తున్న మహిళ కిందపడడంతో గాయాలయ్యాయి. ఈ ఘటన నిడమనూరు మండల కేంద్రం శివారులో నార్లెగూడెం మేజర్ కాల్వ సమీపంలో జరిగింది. నిడమనూరు మండలం మార్లగడ్డ గ్రామానికి చెందిన కడారి ఈదమ్మ మంగళవారం తన కుటుంబ సభ్యులతో కలిసి బైక్‌పై నిడమనూరు నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా.. నిమమనూరు మండల కేంద్రం శివారులో బైక్ పక్క నుంచి వేగంగా లారీ వెళ్లింది. ఈక్రమంలో బైక్‌పై కూర్చున్న ఈదమ్మ భయాందోళనకు గురై బైక్‌పై నుంచి కిందపడింది. దీంతో ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆమెను 108 వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


మిర్యాలగూడ అర్బన్ : ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస సమరద్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్


దేవరకొండ : ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

మిర్యాలగూడ అర్బన్ : ప్రాణాలు నిలుబెడుతున్న వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సం సందర్భంగా పట్టణంలోని ఏరియా ఆస్పత్రి ఆవరణలో డాక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యరంగానికి ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్‌నారాయణ్ అమిత్, డీప్యూటీ డీఎంహెచ్ఓ కేశా రవి, ఏరియా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస సమరథ్, డాక్టర్ ముచ్చా రామారావు, శేఖర్‌రెడ్డి, ఇంటూరి శ్రీనివాస రెడ్డి, సరిత, మనోహర్, గంగావరప్రసాద్, మంజుల, తో పాటు ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ మునీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు షేక్ అహ్మద్ పాల్గొన్నారు.

హాలియా: వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, ప్రజల ప్రాణాలు కాపాడేందుకు 24 గంటలు అందుబాటులలో ఉండే నిజమైన హీరోలు డాక్టర్లు అని ఎంఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మందా నర్సిరెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు మందా సైదులురావు గౌతమ్, చెన్ను వెంకట్‌రెడ్డి, నెమలి వెంకట్ రెడ్డి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా బ్రైట్ సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు డాక్టర్ జలపాటి రాఘవేంద్రని సత్కరించి మాట్లాడారు. అదే విధంగా పట్టణంలోని చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రమావత్ అమృత్‌ని సన్మానించారు.


మిర్యాలగూడ అర్బన్ : జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

దేవరకొండ : లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు శిరందాసు భాగ్యలక్ష్మీ, క్లబ్ సభ్యులు మిరియాల మధుబాల, తిప్పర్తి రేఖరెడ్డి, పున్న శైలజ, శిరం దాసు శివపార్వతి, చేరిపల్లి జయలక్ష్మి, మోర శ్రీదేవి, గాజుల ఉషారాణి, మణెమ్మ, వైద్యులు, తదితరులున్నారు.

డీఎస్‌ఏ ఆధ్వర్యంలో..

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్(డీఎస్ఏ) ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులను అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, రాపోలు నిరంజన్ , ఉమామహేష్, బత్తుల అమర్, వైఎస్ కరుణాకర్, పిజే శాంసన్, భాస్కర్, తాళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : సమాజంలో వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనదని త్రిపురారం మండల వైద్యాధికారి డాక్టర్ మాలోతు సంజయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ డాక్టర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది కేక్ కట్ చేశారు. అనంతరం డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ.. వైద్య వృత్తిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వహించుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కమలమ్మ, నళినికాంత్, హైమావతి, మీనా, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్, జయశ్రీ, సువర్ణ, నిర్మల, రజితలను శాలువాలు, పూలమాలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరి రాములు, ఉపాధ్యాయులు రమాదేవి, కృష్ణయ్య, జతిన్‌బాబు, షాహీన్‌సుల్తానా తదితరులు పాల్గొన్నారు.


పెద్దవూర జెడ్పీహెచ్ఎస్‌లో డాక్టర్లను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


త్రిపురారం : పీహెచ్‌సీలో డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేస్తున్న వైద్య సిబ్బంది


హాలియా : డాక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

వంట గది ఇలా.. వండేది ఎలా..

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 52మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండడం ఇబ్బందికరంగా ఉంది. వంట గది శిథిలావస్థకు చేరింది. వర్షాకాలంలో వంట వండేదుకు ఇబ్బందులు పడుతున్నారు. వంట గది నిర్మాణం కోసం పలుమార్లు కాంప్లెక్స్ మీటింగ్‌లో పై అధికారులకు తెలియజేసినప్పటికీ ఫలితం లేకుండాపోయిందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. అంతేగాక అమ్మ ఆదర్శ పాఠశాల నిధుల నుంచి నిర్మాణం చేపట్టాలని కార్మికులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన వంట గదిని పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.


చిన్న అడిశర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శిథిలావస్థకు చేరిన వంట గది

నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని జోగ్యతండా సమీపంలోని సాలీడార్ బధిరుల పాఠశాలలో శ్రీవత్సల్య వాలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, బ్యాగులు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ అధ్యక్షురాలు జయమాధురి మాట్లాడారు. విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరి అబ్బూరి హృతిక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కోళ్ల సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ వినోద్, సిబ్బంది చంద్రయ్య, తిరుపతిరెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.


బధిరుల పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు పంపిణీ చేస్తున్న శ్రీ వాత్సల్య వల్లి ఫౌండేషన్ సభ్యులు